## క్లుప్తంగా

### యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు

సీతానగరం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను మండల విద్యాశాఖ అధికారులు జి.సూరిదేముడు, ఎం.వి.రమణ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, బి.ప్రసాదరావు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.గోవిందరావు కార్యవర్గ సభ్యులు బి.ఆదినారాయణ, ఎ.పోలినాయుడు, కె.మురళి, ఎస్.త్రినాథ్, కోశాధికారి డీవీ రమణ, తవిటినాయుడు, గిరి పాల్గొన్నారు.

### మహిళలు స్వశక్తితో ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

రామభద్రపురం: మహిళలు స్వశక్తితో ఎదగాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వైఎస్సార్ ఆసరా, చేయూత, చేదోడు తదితర పథకాలు అమలు చేస్తోందని ఏపీఎంలు రత్నాకర్, సత్యనారాయణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం వారు మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. మండలంలోని గత నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 13,792 మంది మహిళా సంఘ సభ్యులు రూ.18.19 కోట్లు పొందగా ఇప్పుడు మరో విడతగా ఈ నెలలో 10,509 మంది సభ్యులు రూ.5.2 కోట్లు పొందనున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ క్రాంతి పథకం ద్వారా మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాలకు ఆర్థిక సహకారం అందిస్తోందన్నారు.

స్త్రీనిధి బ్యాంకు రుణాలతో పాటు వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాలతో పాటు స్త్రీనిధి బ్యాంకు రుణాల ద్వారా మహిళలు చిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. స్వయం ఉపాధి సాధించటంతో పాటు మరి కొంత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీసీలు బాలకృష్ణ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

### రూ.6.90 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం



ఆదర్శనగర్‌లో కొత్తగా వేసిన సీసీ రోడ్డు

రాజాం: పట్టణంలోని 17వ వార్డు ఆదర్శనగర్‌లో రూ.6.90 లక్షలతో సీసీరోడ్డు నిర్మించారు. 'గడపగడపకు మన ప్రభుత్వం' నిధులతో సుమారు 300 మీటర్ల పొడవున ఈ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు మున్సిపల్ ఏఈ భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక సమస్యలను 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో స్థానికులు ఎమ్మెల్యే కంబాల జోగులు దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా చొరవ తీసుకున్నారన్నారు.

### దివ్యాంగ విద్యార్థులకు దుస్తుల పంపిణీ

రాజాం సిటీ: స్థానిక భవిత కేంద్రంలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు రెడ్‌క్రాస్ రాజాం అధ్యక్షుడు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్ కుటుంబసభ్యులతో కలిసి సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కొత్త అనంతరావు, కొత్తా జ్యోతి, కొత్తా సౌందర్య, భవిత కేంద్రం రిసోర్స్ పర్సన్లు హరిబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా ధాన్యం విక్రయాలు



ధాన్యాన్ని ట్రాక్టర్లతో తరలిస్తున్న రైతులు

వంగర: మండలంలోని అన్ని గ్రామాల్లో ఖరీఫ్ ధాన్యం విక్రయాలు జోరందుకున్నాయి. రైతులు వరిపంటను నూర్పిడి చేసి ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయిస్తున్నారు. వంగర, కొప్పర, కొప్పరవలస, తలగాం తదితర గ్రామాల్లో రైతులు ధాన్యాన్ని పెద్ద ఎత్తున విక్రయాలు చేపడుతున్నారు.

### త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం

రేగిడి: మండలంలో నాయిరాలవలస, లచ్చారాయపురం, జాడాపేట తదితర గ్రామాల్లో సోమవారం త్రైతసిద్ధాంత భగవద్గీతను ప్రచారం చేశారు. బొద్దాంకు చెందిన త్రైతసిద్ధాంత ప్రభోద సేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఈ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ధనుంజయ, రమేష్, వెంకటరమణ, గోపాలకృష్ణ, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం టౌన్: నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు



పార్వతీపురం టౌన్: టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు



సీతానగరం: ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్యాలయం సిబ్బంది



పార్వతీపురం టౌన్: మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పార్వతీపురం టౌన్: కలెక్టర్ నిషాంత్‌కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా అధికారులు



పార్వతీపురం టౌన్: ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్



బలిజిపేట: ఎంపీపీ నాగమణికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీఓ, సిబ్బంది



మక్కువ: జెడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీడీపీఓ అనంతకుమారి, సూపర్‌వైజర్లు

## సంబరంగా నూతన సంవత్సర వేడుక

నూతన సంవత్సరం వేడుకలను జిల్లా వ్యాప్తంగా సంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు కేక్ కట్ చేసి వైఎస్సార్‌సీపీ నాయకులు, పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కలెక్టర్ నిషాంత్‌కుమార్, ఇతర ప్రభుత్వాధికారులకు సిబ్బంది బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

–పార్వతీపురం టౌన్

# వైఎస్సార్‌సీపీలో నూతనంగా నియామకాలు

పార్వతీపురం టౌన్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ సంస్థాగతంగా నూతన నియామకాలను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన నియామకాలకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇందులో భాగంగా పార్వతీపురం మున్సిపాలిటీ, మండల కమిటీలను నియమించింది. 2024వ సంవత్సరంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని విజయ పథంలో నడిపించే దిశగా నియామకాలు చేపట్టారు.

### పార్వతీపురం మున్సిపల్ కమిటీ..

ప్రెసిడెంట్: కొండపల్లి బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్లు: ఎస్‌వీఎస్ఎన్ రెడ్డి, యేగిరెడ్డి బాస్కరరావు, జనరల్ సెక్రటరీలు: చొక్కాపు వెంకటరమణ, రెడ్డి రవికుమార్, నేరడబిల్లి సదానందం, కోశాధికారి:ముగడ జగన్‌మోహన్‌రావు, సెక్రటరీలు: బత్తుల శ్రీనివాసరావు,పట్నాన కిరణ్, చందాన ఆనంద్, కెంగువ రేఖారాణి, వి.సూర్యప్రకాశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లు: కె.సోంబాబు, పెంక లక్ష్మణరావు, రాజేష్, బొత్స భాస్కరరావు, రాగోలు శంకరరావు, బొంగు సురేష్, ఎస్. శ్రీను, పి.గోవింద్, పతివాడ గోవింద్, చెవిటి అప్పలరాజు, మరడాన తవిటినాయుడు, దొగ్గ జగన్నాథం, రౌతు రవి, సిరిపురపు ప్రకాశ్, రాగోలు గంగరాజు

### పార్వతీపురం మండలం

కమిటీ ప్రెసిడెంట్: బొమ్మి రమేష్, వైస్ ప్రెసిడెంట్లు: కె.సత్యంనాయుడు, బంకపల్లి రామకృష్ణ, జనరల్ సెక్రటరీలు: ఇట్ల సూర్యనారాయణ, మడక విశ్వనాథం, చందాన భవాని, కోశాధికారి: కె.శ్రీనివాసరావు, సెక్రటరీలు: నగిరెడ్డి రమేష్, రోపిల్లి సింహాచలం, గవర రమేష్, వంగల మధు, బవిరి పూడి మన్మథరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లు: పూడు వెంకటనాయుడు, లలితం గంగరాజు, మహాపాత్రుని గణేష్, తోడబండి రవి, యాళ్ల శ్రీరామ్, మల్లాపు వాసు, రెడ్డి తిరుపతిరావు, గొరజాన ప్రసాదరావు, జాగాన కృష్ణమూర్తి, ఎస్.త్రినాథరావు, డొంకాడ శ్రీరామ్మూర్తి, మువ్వల శివకృష్ణ, చింతాడ ప్రసాదరావు, బసవ సంజీవరావు, అల్లూరు రామకృష్ణ

### సీతానగరం కమిటీ

అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఉపాధ్యక్షులు తెంటు వెంకటప్పలనాయుడు, బుడితి గౌరునాయుడు, ప్రధాన కార్యదర్శులు: బురిగి సూర్యనారాయణ, మూడడ్ల మన్మథరావు, బలగ శ్రీరాములునాయుడు, కోశాధికారి: సిరికి మహేశ్వరరావు కార్యదర్శులు: సురగాల కిరణ్‌కుమార్, అల్లు శ్రీనివాసరావు, ఉడుముల గౌరునాయుడు, గుణుపూరు అన్నం నాయుడు, బొంగు హేమ సుందరరావు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్: కల్యంపూడి శ్రీనివాసరావు, గుల్ల సంతోషికుమారి, యాళ్ల అప్పలనాయుడు, చుక్క రాంబాబు, మూడడ్ల సూర్యారావు, చప్ప శ్రీనివాసరావు, చెల్లారపు అప్పలనాయుడు,పెంట సత్యనారాయణ, పెంట సూర్యనారాయణ, తెలు అప్పారావు, బల్ల జగన్నాథం, రెడ్డి అప్పారావు, దళాయి అప్పలనాయుడు, తాడ్డి రామారావు, కండి మరియదాసు నూతన కమిటీ ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేసి మళ్లీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటుకు తామంతా కృషి చేస్తామని ఆయా మండలాల కమిటీ నాయకులు అన్నారు. పార్టీ ఆదేశాలను తు.చ తప్పకుండా పాటిస్తామని స్పష్టం చేశారు.

### సాలూరు మండలం



వంగపండు అప్పలనాయుడు, సాలూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు



సువ్వాడ భరత్ శ్రీనివాస్‌కుమార్, సాలూరు మండల అధ్యక్షుడు

వైఎస్సార్‌సీపీ సాలూరు మండల ప్రెసిడెంట్‌గా సువ్వాడ భరత్ శ్రీనివాస్‌కుమార్.. వైస్ ప్రెసిడెంట్లుగా కిలపర్తి మన్మథరావు, సువ్వాడ గణేష్.. జనరల్ సెక్రటరీలుగా అంపిలి మురళి, కొండగొర్రి ఉదయ్‌కుమార్, బొన్నాడ సీతారాం.. ట్రెజరర్‌గా సీదరపు నూకయ్య.. సెక్రటరీలుగా లావేటి ప్రియాంక, కొండపల్లి సింహాచలం, చోడిపల్లి బీసు, పొట్నూరు రమణ, వుయ్యాల వీరమ్మ.. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా దీసుశెట్టి శ్రీను, అనాపు రాజేశ్వరి, అంపిలి బంగారమ్మ, పెరుమాల పోలారావు, కరణం రజని, అల్లు రామారావు, గేదెల హేమ, మజ్జి సోములు, తాడండి సుసుమ, సీదరపు అనూష, పెరుమాల వెంకటలక్ష్మి, యర్రగడ్డ ధర్మారావు, జన్ని భారతి, సంగిరెడ్డి అశోక్, చొంగలి లక్ష్మిలను నియమించారు.

### సాలూరు పట్టణం

సాలూరు: వైఎస్సార్‌సీపీ సాలూరు మున్సిపాలిటీ ప్రెసిడెంట్‌గా వంగపండు అప్పలనాయుడు.. వైస్ ప్రెసిడెంట్లుగా పాండ్రంకి అచ్చిబాబు, రౌతు సురేష్.. జనరల్ సెక్రటరీలుగా పున్నాన మోహనరావు, రౌతు చిన్నయ్య, కర్రి మహేష్.. ట్రెజరర్‌గా పిట్టా వాసు.. సెక్రటరీలుగా మెంటాడ చిన్నారావు, కిలారి రవి, బోను అప్పారావు, గిరి రాంబాబు, మజ్జి గౌరి.. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రెడ్డి సత్యావతి, వైకుంఠం వెంకటేశ్వరరావు, సోమమహంతి పద్మావతి, మెడిశెట్టి లక్ష్మణరావు, జంపా శ్యామలరావు, తాడంగి విజయలక్ష్మి, షేక్ నగీరాతేజ్, గొడుతొడమ్మ, గొర్లె వెంకటరమణ, సామిరెడ్డి రవి, తప్పెట్ల రమణ, బోరు దుర్గాభవానీ, ఉపాధ్యాయుల రాజేశ్వరి, పప్పల లక్ష్మణ, బీసపు విజయలక్ష్మిలను నియమిస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి.

### బలిజిపేట మండలం

వైఎస్సార్‌సీపీ మండల కమిటీ సభ్యులుగా 27 మంది ఎంపికయ్యారు. వారిలో అధ్యక్షుడుగా పాలవలస మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా గుల్లిపల్లి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీలుగా కురిటి వెంకటరమణ, అక్కేన ఎల్లంనాయుడు, అల్లు మహేశ్వరరావు, ట్రెజరర్‌గా కిల్లాడ లక్ష్మణరావు, కార్యదర్శులుగా గొల్లు సత్యంనాయుడు, దన్నాన అప్పలనాయుడు, రౌతు వెంకటరమణ, ముదిలి సత్యనారాయణ, కొవ్వాడ సత్యంనాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పొందూరు పకీరు, కర్రి ఉమామహేశ్వరరావు, నడికుప్పల లక్ష్మణరావు, తట్టికోట సత్యనారాయణ, గుల్లరాజు, చింతాడ శ్రీను, యామల భాస్కరరావు, బెవర రామకృష్ణ, పడాల సూరపునాయుడు, సామంతుల మాధవనాయుడు, రెల్లి సత్యం, నల్ల అశిరినాయుడు, గలావల్లి వాసు, మూడడ్ల సాంబమూర్తి, వెలిది సాయికృష్ణ ఎంపికయ్యారు.

### పాచిపెంటలో..



గొట్టాపు ముత్యాలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ ప్రెసిడెంట్

వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడిగా గొట్టాపు ముత్యాలనాయుడు.. ఉపాధ్యక్షులుగా పాచిపెంట వీరంనాయుడు, గునాపు తిరుపతిరావు.. జనరల్ సెక్రటరీలుగా తట్టికాయల గౌరీశ్వరరావు, చదల మంగ, దండి గౌరీశ్వరి.. ట్రెజరీగా కొల్లి కొత్తయ్య.. కార్యదర్శులుగా తుమ్మలపాటి కన్నమ్మ, కొరటాన అప్పారావు, చింత సీతయ్య, యామల సుశీల, ముగడ గంగమ్మ.. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కేతవరపు సత్యనారాయణ, చిట్టూరి రమాదేవి, సత్తారపు సింహాచలం, రాపాక గణపతిరావు, గొట్టాపు తిరుపతిరావు, వీరపుదొర శ్రీనివాసరావు, కలువలపల్లి లక్ష్మణరావు, ముఖి లక్ష్మి, ముఖి జ్యోతి, యడ్ల జగదీశ్వరరావు, తూముల నూకరాజు, కొయ్యనా పైడిరాజు, బమ్మిడి అప్పారావు, పాడి తవిటిరాజు, వెంపడాపు వరలక్ష్మిలను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.

### మక్కువ కమిటీ



మావుడి రంగునాయుడు, వైఎస్సార్‌సీపీ మండల ప్రెసిడెంట్

మక్కువ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కమిటీ సభ్యులుగా పలువురు నేతలను నియమిస్తూ పార్టీ కార్యాలయం నుంచి ఆదివారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. మండల కమిటీ ప్రెసిడెంట్‌గా మావుడి రంగునాయుడు.. వైస్ ప్రెసిడెంట్లుగా పూడి దాలినాయుడు, బలగ సావిత్రమ్మ.. జనరల్ సెక్రటరీలుగా పెంట సంజీవునాయుడు, తీళ్ల జ్యోతి, శిరికి సింహాచలం.. ట్రెజరర్‌గా చప్ప సూర్యనారాయణ, సెక్రటరీలుగా బురిడి చిన్నారావు, కొత్తూరు శంకరరావు, కోట్ల నారాయణరావు, తీళ్ల రామకృష్ణ, తెర్లి మోహిని.. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వెలగడ వెంకటలక్ష్మి, పోల ఉమామహేశ్వరి, మొయ్య అప్పలస్వామి, అడపాక పోలమ్మ, పూడి రమణమ్మ, సింగినపూరి తిరుపతి, సామంతుల వెంకటి, కొల్లి జనార్దనరావు, సాండి కల్యాణి, నడగన శ్రీదేవి, మర్రి అయ్యప్ప, కొమ్ము గంగమ్మ, దొడ్డి సునీత, చప్ప కమల నియమితులయ్యారు.

# ఏజెన్సీలో పెరిగిన చలితీవ్రత

- దట్టంగా కురుస్తున్న పొగమంచు
- వాతావరణ మార్పుతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం
- ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు



గుమ్మలక్ష్మీపురం గ్రామంలో దట్టంగా కురుస్తున్న పొగమంచు

గుమ్మలక్ష్మీపురం: గత కొన్ని రోజులుగా ఏజెన్సీలో చలి తీవ్రత పెరిగింది. రాత్రి, తెల్లవారు జామున మంచు విపరీతంగా కురుస్తోంది. ఈ పరిస్థితుల్లో సరైన జాగ్రత్తలు పాటించకుంటే సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారు సరైన రక్షణ లేకుండా మంచులో తిరగడం చేయకుడదని హెచ్చరిస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- చలిలో తిరగకూడదు, చల్లని పదార్థాలు తీసుకోకూడదు. అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు మాస్కులు ధరించాలి.
- ఉదయం పూట వాకింగ్‌కు వెళ్లే వారు మంకీ టోపీలు, బూట్లు, పూర్తిస్థాయిలో బనియన్లు, చేతులకు గ్లౌజ్‌లు వేసుకోవాలి.
- ఆస్తమా రోగులు ఆయాసం రాకముందే మందులు వేసుకోవాలి.
- ఏడాదిలోపు పిల్లలను వెచ్చగా ఉండే ప్రదేశాల్లో ఉండేలా చూసుకోవాలి.
- ప్రయాణాల్లో చిన్న పిల్లల శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచాలి.
- విటమిన్–సి లభించే ఉసిరి, జామ, నిమ్మ, ద్రాక్షతో పాటు క్యాబేజీ, క్యాప్సికం, టమాటా వంటివి ఆహారంలో తీసుకోవాలి. తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

### చలితో జాగ్రత్తగా ఉండాలి

చలికాలంలో ఆరోగ్య రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణంలో వచ్చే మార్పులతో వైరల్ జ్వరాలు, గొంతు ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆస్తమా, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్ని దుస్తులను వినియోగించడం మంచిది. అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించాలి.

– ఎం.బుద్ధేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్యాధికారి, తాడికొండ

### డిప్యూటీ సీఎం, జెడ్పీ చైర్మన్‌లకు ఎంపీపీ శుభాకాంక్షలు



ఉపముఖ్యమంత్రి రాజన్నదొరకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ బద్నాన ప్రమీల, వైఎస్సార్‌సీపీ నాయకులు

పాచిపెంట: ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొరకు సాలూరు పట్టణంలోని ఆయన స్వగృహంలో, అలాగే విజయనగరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు పాచిపెంట ఎంపీపీ బద్నాన ప్రమీల, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎంపీపీకి ఆమె కార్యాలయంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయగా, ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు.



జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ బద్నాన ప్రమీల తదితరులు

# ప్రగతిపథంలో నడవాలి...



మాట్లాడుతున్న హోలీక్రాస్ సంస్థ డైరెక్టర్ కరణం ప్రభుదాస్

భామిని: బాలికలు ఇంటి పనులకే పరిమితం కాకుండా బాగా చదువుకుని ప్రగతిపథంలో నడవాలని హోలీక్రాస్ సంస్థ డైరెక్టర్ కరణం ప్రభుదాస్ ఆకాంక్షించారు. మండలంలోని కారిగూడ తోటలో గ్లో క్లబ్ సభ్యులతో ప్రాంతీయ శిఖరాగ్ర సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికలలో నిబిడీకృతమైన శక్తులను బయటకు తీసేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బాగా చదువుకుంటే ఉన్నతమైన భవిష్యత్ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ ఏపీసీ శ్రీవిద్య, మెంటర్స్ సంతోషి, సత్యవతి, మాధవి, కావ్య, రిమాళీ, భవానీ, సుకన్యచ, 13 గ్లో క్లబ్‌లకు చెందిన 130 మంది బాలికలు పాల్గొన్నారు.

## ఘనంగా పాలవలస పుట్టినరోజు వేడుకలు



రాజశేఖరంనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్, తదితరులు

పాలకొండ: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, జెడ్పీ మాజీ చైర్మన్ పాలవలస రాజశేఖరం జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, తదితరులు రాజశేఖరంను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యుల మధ్య రాజశేఖరం కేక్ కట్ చేయగా.. అందరూ శుభాకాంక్షలు తెలిపారు.

# రోగులకు వేడి నీటి సదుపాయం



వేడి నీటి పైపులను ప్రారంభిస్తున్న ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగభూషణరావు, తదితరులు

పాలకొండ రూరల్: రోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని వేడి నీరు అందించే ఏర్పాట్లు చేశామని స్థానిక ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ జి.నాగభూషణరావు అన్నారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని సద్వినియోగపర్చుకుని ఏర్పాటు చేసిన హీట్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగులు, వారి బంధువులకు వేడినీరు అందిస్తామని చెప్పారు. ప్రస్తుత సీజన్‌లో ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన లేదా గోరువెచ్చని నీటిని తాగడం శ్రేయస్కరకమని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ జె.రవీంద్రకుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సోఫియా తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి గడపకూ అయోధ్య అక్షింతలు

రాజాం సిటీ: ప్రతీ గడపకు అయోధ్య శ్రీరాముని పూజిత అక్షింతలు పంపిణీ చేయనున్నట్లు రాజాం ఖండ్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని తెలగవీధిలో సోమవారం 'అయోధ్య అక్షిత్ అభియాన్' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామమందిర ఫొటోతో పాటు పవిత్ర అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

### భక్తుల తులాభారం

బొబ్బిలి: పట్టణంలోని సింగారపు వీధిలో ఉన్న వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు తులాభారం వేసి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. ధర్మకర్త గెంబలి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.